# <u>పత్రికా ప్రకటన</u>

23.02.2021

ద్రావిడ విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఆర్.దైవదత్తం రచించిన "ఇంగ్లీష్ ఫర్ నర్సెస్" పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంగళవారం వర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారి చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... బి.ఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తన పదవ పుస్తకంగా ఆవిష్కరించి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన డా.ఆర్.దైవదత్తంను ఆయన అభినందించారు. ఈ విశ్వవిద్యాలయంలో చేరినప్పటి నుంచి 10 పుస్తకాలు ప్రచురించారని, ఇంకా ఇలాంటి పుస్తకాలు మరిన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.ఎల్.నారాయణప్ప, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాసకుమార్, లాంగ్వేజ్ డీన్ ఆచార్య ఎన్.సుశీల, ఆంగ్ల శాఖాధ్యక్షులు ఆచార్య సిహెచ్.ఎ.రాజేంద్రప్రసాద్, ఆచార్య కె.శ్రీదేవి, ఆచార్య కె.శారద తదితరులు పాల్గొన్నారు.

**- డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


ENGLISH FOR NURSES


ENGLISH FOR NURSES

